# ట్రాఫిక్ క్లియర్ చేస్తూ... సభకు జనాన్ని తరలిస్తూ.



ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

- ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించిన బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని రూరల్, నవంబర్ 7: సాధారణ ఎన్నికల నేపథ్యంలో మంథనిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌తో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద యాత్రలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు ఎక్కడిక్కడ ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తు..యాత్రకు తరలివచ్చిన జనంతో ఆప్యాయంగా పలకరిస్తు ముందుకు సాగారు. మంగళవారం మధ్యహ్నం 2గం.లకు పుట్టమధు తన ఇంటి నుంచి సీఎం కేసీఆర్‌ను సభ స్థలికి తీసుకరావడానికి మంథని మొత్తం జనంతో కిక్కిరియడంతో కాలి నడకనల హెలీ ప్యాడ్‌కు చేరుకున్నాడు.ఈ క్రమంలో దారి పొడవున జనం పుట్ట మధును చూసి కేరింతలతో పుట్ట మధు జిదాబాద్.. కేసీఆర్ జిందాబాద్ అంటు నినాదులు చేశారు. ఈ క్రమంలో ఎక్కడ కూడ ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా పెద్దపల్లి డీసీపీతో కలసి ట్రాఫిక్ క్లియర్ చేస్తు జనాన్ని సభ స్థలానికి తరలించారు. ఈ క్రమంలో జనాన్ని ఆప్యాయంగా పలరించి సీఎం సభను విజయవంతం చేయడానికి వచ్చిన అందరికి ధన్యవాదాలు చెప్పుతూ హెలీ ప్యాడ్‌కు చేరుకున్నారు.

## నేడు బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట నామినేషన్

మంథని, నవంబర్7: మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ నేడు నామినేషన్ వేయనున్నారు. బుధవారం మధ్నాహం 12 గంటలకు మంథని ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి అందించున్నారు. పుట్ట మధూకర్ తన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి నామినేషన్ వేయనున్నారు.

## బీఆర్ఎస్‌లోకి టీడీపీ జిల్లా అధ్యక్షుడు

- సీఎం కేసీఆర్ సమక్షంలో చేరిన మాదాడి శ్రీనివాస్‌రెడ్డి
- సీనియర్ కాంగ్రెస్ నేత పిల్లి శేఖర్ సైతం

మంథని, నవంబర్ 7: మంథనిలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పలువురు ముఖ్యనేతలు సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంథనికి చెందిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు మాదాడి శ్రీనివాస్‌రెడ్డి, కమాన్‌పూర్‌కు చెందిన ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నేత పిల్లి శేఖర్ గులాబీ పార్టీలోకి చేరారు. వీరికి సీఎం కేసీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## వైద్యశిబిరం

కోల్‌సిటీ, నవంబర్ 7: గోదావరిఖని శారదానగర్‌లోని క్రీడా మైదానంలో మంగళవారం ఉదయం ఉచితంగా మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. దాదాపు వంద మందికి పరీక్షలు చేయగా 70 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు, బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత తానిపర్తి విజయలక్ష్మీ గోపాల్ రావు, సెక్రటరీ కళావతి, లయన్ గోపాల్ రావు, లయన్ రామస్వామి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి సన్మానం

ముత్తారం,నవంబర్ 7: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న భోజనపల్లి లక్ష్మణ్ కుమార్‌కు పాఠశాల తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. లక్ష్మణ్ కుమార్ ఉస్మానియ విశ్వ విద్యాలయం 83వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్ట అందుకున్నాడు. వరంగల్ జిల్లా వచన కవితా పరిణామం ఒక పరిశీలన అనే అంశంపై ప్రముఖ సాహితివేత్త, పూర్వ తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ నందిని సిద్దారెడ్డి పర్యవేక్షణలో పరిశోదన పూర్తిచేసి తన సిద్దాంత గ్రంథాన్ని ఉస్మానియ విశ్వ విద్యాలయానికి సమర్పించినందుకు యూనివర్శిటీ విసి ఆచార్య రవీందర్, అడోబ్ సిఈఓ శంతను నారాయణ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముద్దసాని పద్మాదేవి, లింగం శ్రీనివాస్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్

- లక్షకు పైగా తరలివచ్చిన జనం.. బీఆర్ఎస్ అభిమానులు
- లారీలు, వ్యాన్లు, ఆర్టీసీ బస్సులతో కిక్కిరిసిన మంథని

మంథని/ మంథని రూరల్/ ముత్తారం/ రామగిరి/కమాన్‌పూర్, నవంబర్ 7: అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయింది. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మంథని నియోజకవర్గంలోని నలుమూలల నంచి లక్షకు పైగా ప్రజలు, బీఆర్ఎస్ అభిమానులు హాజరు కావడంతో పట్టణమంతా జనసంద్రంగా మారడంతో నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల్లో నయా జోష్ నింపింది. మంథని నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, మల్హర్, కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, పల్మెల మండలాల్లోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు లారీలు, బస్సులు, వ్యాన్లు, ట్రాక్టర్లతో పాటు ఆటోలు, మినీ వ్యాన్లు, బోలెరో వాహనాలు, టాటాఏసీల వంటి వాహనాల్లో తండోప తండాలు తరలించారు. బీఆర్ఎస్ జెండాలు వాహనాలను పెట్టుకొని జై తెలంగాణ.. జై కేసీఆర్.. జై పుట్ట మధూకర్ అంటూ పెద్ద ఎత్తున్న నినాదాలు చేస్తూ సభకు తరలి వచ్చిన తీరు అందరినీ ఎంతోగానో ఆకర్షింప చేసింది. సభలో ప్రముఖ కళాకారుడు ఏపూరి సోమన్న ప్రజలను ఆలోచింప చేసే విధంగా కళాకారులతో కలిసి ఆటా, పాట కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ప్రజలతో సైతం పాటలు పాడిస్తూ నూతన ఉత్తేజాన్ని నింపారు. కదిలి వచ్చిన జనాలతో మంథని పట్టణంలో గంటల పాటు రాకపోకలు స్థంభించి పోయాయి. అదే విధంగా మంథని మండలం ఆరెంద గ్రామం నుంచి పట్టణ శివారు వరకు గంటల తరుబడి వాహనాలు స్థంభించారు. మొత్తంగా మంథనిలో నిర్వహించిన సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ నియోజకవర్గంలో నూతన ఉత్తేజం వచ్చింది.



సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

**సభకు తరలిన గులాబీ దండు**

ప్రజా ఆశీర్వాద సభకు రామగిరి మండలం నుంచి గులాబీ దండు తరలివెళ్లింది. బేగంపేట, సెంటినరీకాలనీ, కల్వచర్ల, రత్నాపూర్ తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామస్థులు ప్రత్యేక వాహనాల ద్వారా సీఎం కేసీఆర్ ప్రసంగం వినేందుకు ఆసక్తిగా తరలివెళ్లారు. సెంటినరీ కాలనీ నుంచి టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కార్మికులు, కార్యకర్తలు వెళ్లారు.

## నామినేషన్ ఆశీర్వాద సభకు తరలిరండి

- రామగుండం అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 7: ఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 9న ఉదయం 10 గంటలకు నామినేషన్ ఆశీర్వాద సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. 2018లో మీ ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచిన నేను మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదేండ్లలో ఎంతగానో అభివృద్ధి చేశానని చెప్పారు. ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ, సబ్ రిజిస్ట్రార్, కోర్టు భవనాల నిర్మాణం లాంటి శాశ్వత మౌలిక వసతులను కల్పించానని తెలిపారు. కరోనా కాలం మినహా మిగిలిన రెండున్నరేండ్లలో ప్రజల సేవలో తరించానని చెప్పారు. జిల్లా కేంద్రం కాకపోయినా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి రామగుండంకు మెడికల్ కాలేజీ తీసుకవచ్చానన్నారు. గోదావరిఖనిలో ఐటీ పార్కు, అంతర్గాంలో ఇండస్ట్రీయల్ పార్కు, గోదావరి నదికి కరకట్ట నిర్మాణం, నర్సింగ్ కళాశాల, సింగరేణి పాలిటెక్నిక్, మహిళా పోలీస్‌స్టేషన్ తదితర పనులు చేయాల్సి ఉన్నదన్నారు.

## మంత్రి ఈశ్వర్ పేరిట ఫేస్‌బుక్ ఫేక్ ఐడీ

- కాంగ్రెస్ నాయకుల నిర్వాకం
- మహిళలపై అభ్యంతరకర పోస్టులు
- పోలీసులకు బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ ఫిర్యాదు

ధర్మారం,నవంబర్7: ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ (కొప్పుల దళం) పేరిట ఫేక్ పేస్‌బుక్ ఐడీని క్రియేట్ చేశారు. ఇందులో మహిళలపై అభ్యంతకర పోస్టులు పెడుతూ అమాత్యుడిని బద్నాం చేసే కుట్రకు తెరలేపారు. సోషల్ మీడి యా వారియర్స్ దేవి నళినికాంత్ , సల్వాజి మాధవ రావు ,దేవి రాజేందర్, అజ్మీరా మల్లేష్ నాయక్, శ్రీకాంత్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ కాం గ్రెస్ నాయకులు మంత్రి ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఫేస్‌బుక్ ఫేక్ ఐడీ క్రియే ట్ చేశారని ఆరోపించారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమించా లని కోరారు.



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్

## బీఆర్ఎస్ నేత అంతిమయాత్రలో కొప్పుల

ధర్మారం,నవంబర్7: మండంలోని నంది మేడారానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత, ఆర్ఎంపీ బొడ్డు నారాయణ ఇటీవల అనారోగ్య సమస్యతో హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చేరగా చికిత్స పొందుతూ ఈ నెల 5న మరణించగా కుటుంబ సభ్యులు మృత దేహాన్ని స్వగ్రామం తీసుకు వచ్చారు. ఆర్ఎంపీగా వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు. మంగళవారం నారాయణ మృతదేహంపై మంత్రి కొప్పుల ఈశ్వర్ పూలుజల్లి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. తదనంతరం మృతుడి భార్య సులోచన, కూతురు వైష్ణవి,కుమారులు వైభవ్, విశ్వాస్,మృతుని సోదరులు రామస్వామి, సత్యం, వెల్గటూరు జడ్పీటీసీ బొడ్డు సుధారాణి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. నారాయణ పెద్ద కొడుకు వైభవ్ చితికి నిప్పంటించారు.